
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 110 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 21.08.2025


పరదా.. విజయం తథ్యం

4 లో



## మీ ఆశీర్వాదంతో కోలుకున్నా..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

2 లో

## 'నానో'తో పర్యావరణ పరిరక్షణ

- ఈ యూరియాలో పోషకవిలువల ఎక్కువ
- నేలకు, పంట కు మేలు
- రైతుల్లో చైతన్యం రావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ, మన చౌరాస్తా :** నానో యూరియాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులకు నానో టెక్నాలజీ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడారు. సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం, భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు. నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు.. దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. అధిక దిగుబడితో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల తో సమావేశం ఏర్పాటు చేసి నానో యూరియా వాడకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని, పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే నానో యూరియా బెటర్ అని కలెక్టర్ తెలిపారు. సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని, నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం యూరియా సరఫరా గురించి మాట్లాడుతూ జిల్లాలో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని, ప్రతీ వారం దాదాపు 200 నుంచి 300 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని, దీనిని క్షేత్ర స్థాయిలో సాఫిగా సరఫరా అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అయిల్ పామ్ పంటలు సాగు అయ్యేలా అలాగే సంప్రదాయ పంటలతో పాటు రైతులు లాభదాయకమైన, మార్కెట్ లో డిమాండ్ లో ఉన్న ఇతర పంటలను కూడా సాగు చేసే విధంగా వ్యవసాయ అధికారులు అవగహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్లస్టర్ లెవల్ లో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్ , ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, కొరమండల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.


## wanted

### విలేకరులు కావలెను




**మన చౌరాస్తా** తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way



## వైభవంగా పోచమ్మ బోనాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు జరిగాయి. శ్రావణ మాసం పురస్కరించుకొని గ్రామస్తులు పోచమ్మకు ప్రత్యేక బోనం సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుల నడుమ శివసతుల పూనకాలతో పండుగ వాతావరణం నెలకొంది.

## గణేష్ మండపాలపై అవగాహన సదస్సు



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** గణేష్ మండపాలపై కొమరవెల్లి పోలీస్ స్టేషన్‌లో అవగాహన నిర్వహించారు. గణేష్ మండపాలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్లుల తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైతే గణేష్ మండపాలు నిర్వహించాలనుకుంటే ఆన్‌లైన్‌లో మీ యొక్క గణేష్ మండపం పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఒక కాపీ మండపం ఆలయంలో ఉంచి మరొక కాపీని పోలీస్ స్టేషన్‌లో అందించాలన్నారు. విలేజ్ ఎల్డర్స్ పేస్ కమీట్ మీటింగ్ నిర్వహించారు. అలాగే మీటింగ్‌లో పాల్గొన్న వారందరికీ మారక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మీ ఆశీర్వాదంతో కోలుకున్నా..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల, మన చౌరాస్తా :**

నియోజకవర్గ ప్రజల పూజలు, డాక్టర్ల కృషి వల్ల తాను త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి వచ్చానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రెండు నెలల కింద జరిగిన ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో తొలిసారి బుధవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీగా చేర్యాలకు తరలివచ్చి స్థానిక రేణుక గార్డెన్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను ఇంత త్వరగా ప్రజా క్షేత్రంలోకి వస్తానని ప్రతిపక్షాలు ఊహించలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగు లేదని అనుకున్నారని అలాంటి క్రమంలో దేవుడు, ప్రజల ఆశీర్వాదం డాక్టర్ల కృషి వల్ల తొందరగా కోలుకున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం తద్యమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇప్పటికి ఎన్నో సర్వేలు చేసుకుందని ఆ సర్వేల్లో కూడా వారు గెలిచే అవకాశాలు లేవని వారికి అర్థమైందని అన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులకు సాగునీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు నిరాటంకంగా అందాయని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోయే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని నాలుగు పంపుల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపాలని అధికారుల పై ఎంత ఒత్తిడి తెచ్చినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు.కనీసం మోటర్లు ఆన్ చేయడానికి కూడా ఈ ప్రభుత్వానికి చేత కావడం లేదని ఏద్దేవాచేసారు. జూన్ నెలలో తాను అధికారులకు ఎన్నోసార్లు గుర్తు చేశానని మెయింటెనెన్స్ చార్జీలు ఇవ్వకపోవడం వల్ల సాగునీరు అందించడంలో ఆలస్యం జరిగిందని దానివల్ల రైతులు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని గత ప్రభుత్వం కెసిఆర్ పాలనలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించిందని ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో ఎన్ని



ప్రాజెక్టులు నిర్మించిందో ప్రజలకు తెలపాలని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ ఎన్నో అభివృద్ధి పనులు చేశామని కానీ వారు రెండు సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ఎలాంటి అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు తెలపాలని అన్నారు. ఎన్ని పనులు మంజూరీ చేయించుకున్న బిల్లులు వస్తాయో రావో అన్న అనుమానంతో పనులు చేయడానికి కాంట్రాక్టర్లు భయ పడుతున్నారని అన్నారు.

రానున్న రెండున్నర సంవత్సరాల తర్వాత తిరిగి కెసిఆర్ ప్రభుత్వం గద్దెనెక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ప్రతిపక్షాలు గెలవరని జోస్యం చెప్పారు. పది సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి పార్టీని మారిన వారిని తిరిగి పార్టీలోనికి చేర్చుకునే ప్రసక్తే లేదని కొత్త వారికి మాత్రం అవకాశం ఇవ్వడం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కొట్లాడి ఇండ్లు తెచ్చుకున్నామని పేదవారికి మాత్రమే ఇండ్లు ఇవ్వడం జరిగిందని వారు ప్రస్తుతం నిర్మించుకుంటున్నారని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం వారు పేదలకు కాకుండా ఇతరులకు ఇండ్లు మంజూరు చేశారని వారిలో ఎంతమంది నిర్మించుకుంటున్నారో తెలుపవలసిన బాధ్యత ఉందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఏమి ఇస్తుందో లేదో తెలియదు కానీ తన సొంత నీలిమ ఆసుపత్రిలో మాత్రం ఆధార్ కార్డు ఉన్న ప్రతి నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం అందిస్తున్నానని అందులో అన్ని పార్టీల వారు ఉంటారనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా సేవలోనే తాను ఉంటానని ఇది నియోజకవర్గ ప్రజలు గుర్తించారని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న డివిజన్ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతుందని డివిజన్ సాధించేవరకు పోరాటం ఆగదని అన్నారు. తాను రెండు నెలలు విశ్రాంతి తీసుకున్న సమయంలో సైతం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేశారని అదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లన్నను దర్శించుకున్న పల్లా

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామిని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం దర్శికున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల కాలుకు గాయమై చాల రోజుల తర్వాత కోలుకొని కొమురవెల్లి మల్లన్నకు మొక్కును సమర్పించుకున్నారు. అంతకుముందు కొమురవెల్లి కమాన్ దగ్గర నుంచి భారీగా కార్యకర్తల ర్యాలీతో ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ జడ్పిటిసి సెలవేరి సిద్ధప్ప, మాజీ ఎంపీపీ కీర్తన కిషన్, నాయకులు బొంగు రాజేందర్ రెడ్డి, మొగుళ్ల కృష్ణ, ముత్యం నర్సింహులు, ఏర్పుల మహేష్ పాల్గొన్నారు.



## సైబర్ నేరలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి


**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మహిళా రక్షణకు సంబంధించిన చట్టాల గురించి, షీ టీం నిర్వహిస్తున్న విధుల గురించి హుస్నాబాద్ షీ టీం బృందం అవేర్నెస్ కార్యక్రమాన్ని చేర్యాల ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళకూడదని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కాలేజీకి పంపిస్తున్నారని వారి కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని మీరు ఉన్నత చదువులు చదివి గొప్పగా స్థిరపడాలని సూచించారు. విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పంతుల శివశంకర్, లెక్చరర్స్ శ్రీనివాస్, మనోజ్, రాజేష్, మల్లేశం, షీటీమ్ బృందం కానిస్టేబులు ప్రశాంతి, స్వప్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కేయూ స్వర్ణోత్సవాల్లో 'ధనశ్రీ' ఉత్తమ ప్రదర్శన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల్లో భాగంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్, కేయూ సంయుక్తంగా ప్రారంభించిన తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఉత్సవాలు మూడు రోజులపాటు జరిగాయి. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు ధనుశ్రీ తన భరత నాట్యంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వైస్ ఛాన్సర్ల చేతుల మీదుగా ప్రత్యేక సన్మానం అందుకుంది. ఈ కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ధనుశ్రీకి ప్రత్యేక అవార్డుతో సన్మానించారు. మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుండే అరుణ రాజ్ కుమార్ శిష్యరికంలో నృత్యంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది.

## తీన్మార్ మల్లన్నకు ఎన్‌హెచ్‌ఎం వినతి



**మంచిర్యాల, మన చౌరాస్తా :** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం మంచిర్యాలకు విచ్చేశారు. ఆయనను ఎన్ హెచ్ఎం ఉద్యోగ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన 510 జీవోతో 4 వేల ఉద్యోగుల అన్యాయం జరిగిందన్నారు. వారికి వెంటనే న్యాయం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్ కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ మంచిర్యాల జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కురుమ సంఘం నేతలు



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో దొడ్డి కొమురయ్య కురుమ సంఘం భవనం, ఒగ్గు కళాక్షేత్రం, ఒగ్గు కథ పితామహుడు డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని కురుమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు, ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి వీరస్వామి, ప్రచార కార్యదర్శి అనిల్ కుమార్, లింగాలగణపురం మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండ చంద్రమౌళి, చౌదర్పల్లి విజయభాస్కర్, జనగామ మండల అధ్యక్షుడు బండ రవి, జనగామ పట్టణ అధ్యక్షుడు గడ్డం మల్లేశం, లింగాల గణపురం యువజన గౌరవ అధ్యక్షుడు నకిర్త వీరస్వామి, చౌదర్పల్లి పూర్ణచంద్ర, నకిర్త వినయ్, గొరిగే హరీష్ తదితరులు పాల్గొన్నారు.







# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** వానాకాలం పంటకు సరిపడా యూరియా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నెల్లుట్ల, లింగాల ఘనపూర్ మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను, రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాపులను తెరవాలని, రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని, రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా, అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆలోచన అభివృద్ధికి మొదటి అడుగు పడిందని, నేడు ప్రపంచ దేశాల్లో భారతదేశం పేరు మార్మోగుతుందంటే దానికి రాజీవ్ గాంధీ ఆలోచనల రూపమే అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్, డాక్టర్ ఏ తిరుపతి, మాజీ సర్పంచ్ మాడుగుల ప్రైస్ కొమురయ్య, నాయకులు సుదర్శన్ రెడ్డి, డబ్బా శంకర్, మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## బుర్ర అపర్ణకు డాక్టరేట్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం, ఓబుల్ కేశ్వపురం గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్యగౌడ్, లక్ష్మి దంపతుల కుమార్తె బుర్ర అపర్ణ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ విసి చేతుల మీదగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కడు పేదరికంలో పుట్టిన అపర్ణ చాలా కష్టపడుతూ చదువుతూ చాలా కష్టమైన భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం మహిళ గా గర్వకారణం. డిగ్రీ వరకు జనగామలో చదివిన అపర్ణ పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించి పీహెచ్‌డీకి కూడా ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించి అక్కడే డాక్టరేట్ పట్టాను అందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమ్మద్ కలీం అహ్మద్ జెలీలి సారథ్యంలో నానోఫెరైట్ పై చేసిన పరిశోధనగాను ఆమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా భౌతిక శాస్త్ర విభాగంలో పనిచేస్తున్నారు.



## రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అతి చిన్న వయసులో భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు. యువకులే దేశానికి వెన్నుముకలని వారి ఓటు హక్కును 21 నుంచి 18 సంవత్సరాల కుదించి యువకులను దేశ భవిష్యత్తు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఐటీ రంగంలో అనేక సంస్కరణలు చేసి మొట్టమొదటగా ఐటీని భారతదేశానికి పరిచయం చేసి దేశ భవిష్యత్తును మరో స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. వ్యవసాయ రంగం, విద్యారంగం, ఉపాధి కల్పనలో ఆయన చేసిన సంస్కరణలు నేటికి అలానే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు మేడ శ్రీనివాస్, అలేటి సిద్ధిరాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, దిశా సభ్యులు బక్క శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికె కృష్ణ స్వామి, తుపాకుల రాములు, దుర్గేశ్, ఏఎంసీ డైరెక్టర్ బనోత్ బన్సీ నాయక్, మాజీ కౌన్సిలర్లు గాదెపాక రాంచందర్, వంగల కళ్యాణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, వివిధ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, మిద్దెపాక స్టాలిన్, ఉలెంగుల్ల శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, జనార్ధన్, మహిళా కాంగ్రెస్ నేతలు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## శామీర్‌పేటలో ప్రియ డైరీ ప్రారంభం

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియ పాల సేకరణ సెంటర్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రియ డైరీ నిర్వాహకులు బోయిని సంపత్, తేల్జీరు శశిధర్, గ్రామ రైతులు బనుక భిక్షపతి, జిల్లెల నర్సయ్య, నానవాల వీరస్వామి, అల్లం నరేందర్, జినుకల రవి, సాధం రమేష్, జిల్లెల కనకరాజు, మేకల నటరాజ్, కొలిపాక మధు, జిల్లెల రాజశేఖర్ యాదవ్, బనుకు నరేష్, కొడకండ్ల నరేష్ యాదవ్, కొలిపాక రాజు, ఆవుల శ్రవణ్, పత్తి ప్రకాష్, మామిడాల బాలయ్య, శ్రీకాంత్, సందీప్, ప్రియ పాల సేకరణ సెంటర్ యాజమాన్యం పాల్గొన్నారు.




మన చౌరాస్తా
The Complete News way
21.08.2025 గురువారం
Mana Chourasta





# పరదా విజయం తథ్యం

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ-వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.



## ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

### అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడిరచి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.